విద్యార్థులను తీర్చిదిద్దే సువర్ణావకాశం టీచర్లదే..

శిక్షణ కేంద్రంలో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, చిత్రంలో డీఈవో సత్యనారాయణ, 'ఇందిరా మహిళా డెయిరీ'పై సమీక్షిస్తున్న కలెక్టర్

ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్, డీఈవో

ఖమ్మం అర్బన్, మే 13: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారి జీవితాలను బాగు చేసే సువర్ణవకాశం టీచర్లకు లభించిందని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పేర్కొన్నారు. ఖమ్మంలోని హార్వెస్ట్ పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ మంగళవారం పరిశీలించి మాట్లాడారు. విద్యాశాఖలో ఒకేరోజు మార్పుసాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. భారతదేశంలో యువతకు మంచి విద్యా నైపుణ్యం అందించగలిగితే వారు సూపర్‌పవర్‌గా ఎదుగుతారని అన్నారు. వేల ఏళ్లుగా ఉన్న అసమానతలను విద్య ద్వారానే తగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. తాను 7వ తరగతి చదివే సమయంలో విజయలక్ష్మి అనే టీచర్ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ కారణంగానే తాను ఐఏఎస్ అధికారి స్థాయికి ఎదగగలిగానని అన్నారు.

కాగా, మొదటి విడతలో ఈ నెల 13 నుంచి 17 వరకు ఎన్‌రిచ్‌మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లైఫ్ స్కిల్స్, లెర్నింగ్ అవుట్‌కమ్స్ వంటి అంశాలపై 453 మంది గణిత ఉపాధ్యాయులకు, 436 సోషల్ టీచర్లకు, 326 మంది ఇంగ్లీష్ టీచర్లకు, 168 మంది ఎంఆర్‌పీలు, 62 మంది ఐఆర్‌పీలు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో డీఈవో సామినేని సత్యనారాయణ, ఏఎంవో రవికుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ, సీఎంవో రాజశేఖర్, ఖమ్మం అర్బన్ ఎంఈవో శైలజా లక్ష్మి, హార్వెస్ట్ కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనవరి నాటికి 5 వేల గేదెల యూనిట్ల గ్రౌండింగ్

జూలై 15 తరువాత పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలి

'ఇందిరా మహిళా డెయిరీ'పై సమీక్షలో కలెక్టర్

మామిళ్లగూడెం, మే 13: ఇందిరా మహిళా డెయిరీ కింద జూలై 15 తరువాత ప్రతీ వారం 250 పాడి పశువుల యూనిట్లు గ్రౌండ్ చేసేలా ప్రణాళిక రూపకల్పన చేయాలని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సూచించారు. ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై సంబంధిత అధికారులతో ఖమ్మంలోని త క్యాంపు కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి పశువుల కోనుగోలు ప్రక్రియను వర్షాకాలంలో ప్రారంభించాలన్నారు. జూలై 15 నుంచి జనవరి వరకు 5 వేల యూనిట్ల పాడి పశువులను గ్రౌండింగ్ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా డెయిరీ సభ్యత్వం ఉన్న మహిళల్లో అనుభవం ఉన్న పాడి రైతులను గుర్తించినట్లు చెప్పారు. పాడి పశువుల ఆరోగ్య పరిస్థితిని ముందుగానే పరీక్షించాలని, ప్రతి పశువుకూ ఆర్‌ఎఫ్ ఐడీ ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. పశువులకు మేత కొరత రాకుండా నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ భూములను గుర్తించి మేతకు గడ్డి పెంపకానికి వినియోగించాలని సూచించారు. పేద, బలహీన వర్గాలకు దీని ద్వారా ఆదాయం లభిస్తుందన్నారు. పశువుల బీమా, రవాణా ఖర్చు ఎంత అవుతుందో పరిశీలించి వివరాలు అందించాలని ఆదేశించారు. పాల ఉత్పత్తి వ్యాపారం, పశువుల సంరక్షణపై ఏపీఎం, డీపీఎంలు సంబంధిత ఎంపీడీవోలకు అవసరమైన శిక్షణ అందించాలని, వారంలో వీటిని ప్రారంభించాలని సూచించారు. డీఆర్‌డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు జ్యోతి, నవీన్‌బాబు, పురందర్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడు మృతి

నివాళులర్పించిన మాజీ ఎంపీ నామా, మాజీ ఎమ్మెల్యే సండ్ర

తాళ్లచెరువులో జోగుపర్తి ప్రసాద్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

తిరుమలాయపాలెం, మే, 13 : తాళ్లచెరువు మాజీ సర్పంచ్ జోగుపర్తి వెంకటేశ్వరరావు సోదరుడు, బీఆర్ఎస్ నాయకుడు జోగుపర్తి ప్రసాద్(67) మంగళవారం గుండెపోటుతో మృతిచెందాడు. తన భార్య, మాజీ ఎంపీటీసీ మంగతాయమ్మను శస్త్ర చికిత్స నిమిత్తం హైదరాబాద్ తీసుకెళ్లిన ప్రసాద్‌కు అక్కడే గుండెపోటు రావడంతో మృతిచెందాడు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగళవారం రాత్రి తాళ్లచెరువు గ్రామానికి వెళ్లి ప్రసాద్ భౌతికకాయం వద్ద నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో తిరుమలాయపాలెం, రూరల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాషబోయిన వీరన్న, బెల్లం వేణు, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు, మాజీ సర్పంచ్‌లు కొండబాల వెంకటేశ్వర్లు, బోడ మంచానాయక్, ఆర్మీ రవి, మాజీ ఎంపీటీసీ వాలూరి దామోదర్, తాళ్లూరి జీవన్, గడిపుడి రాజా, వెంకన్న పాల్గొన్నారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో 'బ్లూమింగ్ మైండ్స్' ప్రతిభ

టెన్త్, ఇంటర్ విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల బాధ్యులు

రఘునాథపాలెం, మే 13: సీబీఎస్ఈ టెన్త్, ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని బల్లేపల్లికి చెందిన బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. వంద శాతం ఫలితాలతో విజయదుందుభి మోగించారు. 10వ తరగతిలో పాఠశాల విద్యార్థి సీ.గౌతమ్ 97.8 శాతం మార్కులతో మొదటి స్థానంలో నిలిచాడు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఈ కళాశాల విద్యార్థులు సీహెచ్ గణేశ్, సీహెచ్ రియా, పూజానందిని, ఎస్ నేహాసృష్ణవ్, సాయితేజ్‌లు అత్యధిక మార్కులతో రాణించారు. బైపీసీలో జాస్మిన్, త్రివేణి కళాశాల ఫస్ట్ మార్కులతో రాణించారు. ఈ సందర్భంగా సత్తా చాటిన టెన్త్, ఇంటర్ విద్యార్థులను పాఠశాల చైర్మన్ బీమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కరస్పాండెంట్ పీ.అశోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వీ.కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఖమ్మం, మే 13: ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సిఫార్సుతో ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన పాపిట్ల సైదమ్మకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుడు కొప్పుల చంద్రశేఖర్ మంగళవారం లబ్ధిదారుకు అందజేశారు. నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చంద్రశేఖర్ కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

'ఐఐహెచ్‌టీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం'

మామిళ్లగూడెం, మే 13: ఒడిశా రాష్ట్రంలోని బర్గర్హ్‌లో ఉన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ)లో మూడేళ్ల డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కోసం జూన్ 10లోగా దరఖాస్తు చేసుకోవాలని చేనేత, జౌళి శాఖ ఏడీ విజయలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను తెలంగాణకు 9 సీట్లు కేటాయించినట్లు చెప్పారు. పదో తరగతి ఉత్తీర్ణులై 15 నుంచి 23 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారు ఈ కోర్సులో చేరేందుకు అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న విద్యార్థులు www.iihtbargarh.org.in అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆ దరఖాస్తు ఫారానికి సంబంధిత సర్టిఫికెట్లను జతచేసి ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా వెంకటగిరిలో ఉన్న శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ కళాశాలలో జూన్ 10లోపు పంపాలని సూచించారు.

గిరిజన గురుకులాల్లో ఇంటర్ స్పాట్ అడ్మిషన్

కారేపల్లి, మే 13: 2025-2026 విద్యా సంవత్సరానికి ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకులాల్లో ఇంటర్‌లో సీట్ల భర్తీ కోసం ఈ నెల 15న బాలురకు, 16న బాలికలకు గిరిజన గురుకుల బాలికల కళాశాల భద్రాచలంలో స్పాట్ అడ్మిషన్ నిర్వహించనున్నట్లు గురుకుల కళాశాల బాలుర గాంధీనగర్ ప్రిన్సిపాల్ గుగులోతు హరికృష్ణ మంగళవారం తెలిపారు.

రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల స్వీకరణ

సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్

బోనకల్లు, మే 13: మండలంలోని రావినూతల, రాపల్లె గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు మంగళవారం నిర్వహించారు. భూ సమస్యలకు సంబంధించి రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్లు అనిశెట్టి పొన్నంచందర్, రాచబండి రాంబాబు స్వీకరించారు. తహసీల్దార్లు మాట్లాడుతూ రావినూతల గ్రామంలో భూ సమస్యలకు సంబంధించి 122, రాపల్లిలో 144 దరఖాస్తులు వచ్చాయన్నారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. కార్యక్రమంలో బోనకల్లు మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'సీబీఎస్ఈ'లో జిల్లా విద్యార్థుల సత్తా

రాణించిన ప్రైవేట్ పాఠశాలలు

ఖమ్మం అర్బన్/ వైరా టౌన్, మే 13: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) పదో తరగతి ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో ఖమ్మం జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. ఈ రిజల్ట్స్‌లో పలు ప్రైవేటు పాఠశాలలు రాణించాయి. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల యాజమాన్యాల బాధ్యులు అభినందించారు.

హార్వెస్ట్..

హార్వెస్ట్ విద్యార్థులతో యాజమాన్య బాధ్యులు

సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో తమ విద్యార్థులు విజయదుందుభి మోగించారని ఖమ్మంలోని హార్వెస్ట్ పాఠశాల కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ తెలిపారు. తమ విద్యార్థుల్లో రిషిత్-492, తేజస్వి-489, హిమవర్షిణి-487, ధన్విత-485, చందన, షాజియాఇరం-483, ధీరజ్-481, సహస్ర, భువన్-480 మార్కులతో రాణించినట్లు వివరించారు. తమ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని, 76 మంది విద్యార్థులు 450కిపైగా మార్కులు పొందారని వెల్లడించారు. అలాగే, ఇంటర్‌లో రాఘవేంద్ర నవీన్-487, రేపల్లి శ్రీష-484, సాయిచరణ్, సిద్ధార్థ్-482 మార్కులు సాధించినట్లు వివరించారు. 18 మంది విద్యార్థులు 450కిపైగా మార్కులు సాధించారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి అభినందించారు.

శ్రీచైతన్య..

శ్రీచైతన్య విద్యార్థులతో ప్రిన్సిపాళ్లు

సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో తమ విద్యార్థులు సత్తా చాటారని ఖమ్మంలోని శ్రీచైతన్య పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. తమ విద్యార్థుల్లో జస్వంత్-489, కవితాచౌదరి-485, యశ్విత-484, సూర్యతేజ-483, సంహితరెడ్డి-480 మార్కులతో రాణించినట్లు చెప్పారు. తమ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని, 30 మంది విద్యార్థులు 450కిపైగా మార్కులు పొందారని వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఏజీఎం చేతన్‌మాధుర్, కృష్ణారావు, నాగప్రవీణ, శర్మ, సురేశ్ అభినందించారు.

న్యూ లిటిల్ ఫ్లవర్స్..

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

సీబీఎస్ఈ టెన్త్, ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని వైరా న్యూ లిటిల్ ఫ్లవర్స్ కరస్పాండెంట్ డాక్టర్ పీ.భూమేశ్ రావు తెలిపారు. టెన్త్‌లో మొత్తం 172 మంది విద్యార్థులకుగాను అందరూ పాసై నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. తమ విద్యార్థుల్లో బండి రమ్యశ్రీ, ఏలూరి త్రియ 482 మార్కులతో 97 శాతం, డీ.సాత్విక చౌదరి 95 శాతం, మేడా చర్విత, మణికంత, మేఘన 94 శాతం మార్కులు సాధించినట్లు వివరించారు. ఇంకా 22 మంది విద్యార్థులు 90 శాతానికి పైగా ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఇంటర్ (12వ తరగతి) ఫలితాల్లో మొత్తం 48 మంది విద్యార్థులకుగాను అందరూ పాసై నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. బోజెడ్ల తేజశ్రీ అనే విద్యార్థి అత్యున్నతంగా 450 మార్కులతో 90 శాతం ఉత్తీర్ణత నమోదు చేసినట్లు చెప్పారు.

20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె

సత్తుపల్లి: మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు విఠల్, తల్లాడ: మాట్లాడుతున్న టీయూసీఐ నాయకులు, మధిర: సమావేశంలో అఖిలపక్ష నాయకులు

సత్తుపల్లి, మే 13: అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి పాఠశాలలో జరిగిన సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి చలమాల విఠల్ మాట్లాడారు. కార్మిక, కర్షక, విద్యార్థి, నిరుద్యోగ యువత, అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మూడు వ్యవసాయ నల్లచట్టాలు, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సమితి సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, టీయూసీఐ నాయకులు శరత్, సీఐటీయూ నాయకులు మోరంపూడి పాండురంగరావు, మట్టపర్తి సత్యనారాయణ, ఎస్‌కే.వలీ, సైదా, యాకుబ్, మస్తాన్, రవి పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

తల్లాడ, మే 13: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టీయూసీఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.వెంకన్న, జీ.రామయ్య పిలుపునిచ్చారు. మంగళవారం తల్లాడలో జరిగిన టీయూసీఐ తల్లాడ, ఏన్కూరు ఏరియా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆదాని, అంబానీలకు ప్రభుత్వ పరిశ్రమలను కట్టబెడుతుందని విమర్శించారు. సమావేశంలో తల్లాడ, ఏన్కూరు ఏరియా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పటాన్ నాగుల్‌మీరా, డీ.శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా, ఏరియా కమిటీ కార్యవర్గ సభ్యులు జీ.నాగయ్య, కిషోర్, టీ.శ్రీను, బడేమియా, పుల్లారావు, రాఘవ, రమణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్: మాట్లాడుతున్న బుగ్గవీటి సరళ

ఖమ్మం రూరల్...

ఖమ్మం రూరల్, మే 13: ఈ నెల20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ అన్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిదిలోని తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో వరగాని మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఊరడి సుదర్శన్ రెడ్డి, నండ్రా ప్రసాద్, షేక్ బషీరుద్దీన్, సంగయ్య, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, నందిగామ కృష్ణ, నాగేశ్వరరావు, ఏటుకూరి ప్రసాదరావు పాల్గొన్నారు.

మధిర..

మధిర, మే 13: ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మధిరలోని రెడ్డిగార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి కోరంపల్లి చంటి, మధిర పట్టణ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఎస్‌కే.బాజీ అధ్యక్షతన అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ పార్టీలు మద్దతు తెలిపారు. ఈనెల 16న మధిర వ్యవసాయ మార్కెట్‌యార్డు నుంచి ఆత్కూరు రింగ్ వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ, ప్రదర్శన, 18, 19 తేదీల్లో ఆటోయూనియన్ స్టాండ్‌లు, మధిర ఆర్టీసీ డిపోలో సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఎస్‌కే.ఖాదర్, సీపీఎం, సీఐటీయూ నాయకులు మడుపల్లి గోపాలరావు, శీలం నర్సింహారావు, ఏఐటీయూ జిల్లా కార్యదర్శి బెజవాడ రవి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణగుప్త, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ అద్దంకి రవి, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ రమణానాయక్, మాజీ కౌన్సిలర్లు వై.వీ.అప్పారావు, మార్కెట్ డైరెక్టర్, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, ఓట్ల కొండలరావు, పెరుమాలపల్లి ప్రకాశ్‌రావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, పాపినేని రామనర్సయ్య, పాల్గొన్నారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి

దానయ్య (ఫైల్)

మధిర, మే 13: వడదెబ్బతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని నిధానపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకున్న ది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నిధానపురం గ్రామానికి చెందిన కనపర్తి దానయ్య (49) వడదెబ్బకు గురై మృతిచెందాడు. మూడు రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో దానయ్య అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ స భ్యులు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

మహిళ ఆత్మహత్య

అంజమ్మ (ఫైల్)

పెనుబల్లి, మే13: పెనుబల్లి బీసీకాలనీకి చెందిన మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. బీసీ కాలనీకి చెందిన అంజమ్మ (40) కుటుంబ సభ్యులు తనను పట్టించుకోవడం లేదని మనస్థాపానికి గురై మోతాదుకు మించి బీపీ మాత్రలు మింగి అపస్మారక స్థితికి చేరుకుంది. ఆలస్యంగా గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను ఖమ్మం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

చలివేంద్రం ఏర్పాటు

సత్తుపల్లి, మే 13: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాలు ఉపయోగపడతయాన్నరు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహా, నాయకులు గాదె చెన్నారావు, ఐ.శ్రీను, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

మధిర, మే13: వ్యవసాయ పరిశోధన స్థానం, మధిర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మాటూరు రైతువేదికలో పంటల సాగుపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ టీ.భారతి మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులైన జీలుగు, జనుము, పిల్లిపెసలు, బొబ్బర, మినుము పంటను వేసుకోవడం ద్వారా యూరియాను, ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. వానకాలంలో యాసంగి పంటగా పెసర, మినుము, బొబ్బర, నూనె గింజల పంటలైన వేరుశెనగ, పొద్దుతిరుగుడు, నువ్వులు వంటి పంటలు వేసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి సాయిదీక్షిత్ మాట్లాడుతూ విత్తన కొనుగోలు చేసిన తర్వాత రశీదును భద్రపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి విష్ణు, వ్యవసాయ విస్తరణ అధికారులు వేణుగురుమూర్తి, నాయకులు సూరంశెట్టి కిషోర్, రైతులు పాల్గొన్నారు.

లూర్ధుగిరి తిరునాళ్ల మహోత్సవాలు ప్రారంభం

కోలాట ప్రదర్శనలో పాల్గొన్న మహిళలు

ఎర్రుపాలెం, మే 13: మండలంలోని బనిగండ్లపాడు లూర్ధుగిరి పుణ్యక్షేత్ర తిరునాళ్ల మహోత్సవం మంగళవారం ఖమ్మం డయాసిస్ టీ.శౌరి, విచారణ గురువు ఫాదర్ శౌరి పతాకావిష్కరణ చేశారు. అనంతరం యాకులమాత ఆలయంలో క్రైస్తవ సంఘస్తులతో దివ్యబలిపూజ నిర్వహించారు. పెహల్గాం ఉగ్రదాడిలో మృతిచెందిన వారికి నివాళి అర్పించి భారత సైన్యానికి, వారి కుటుంబాలు మంచిగా ఉండాలని ప్రార్థనలు చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి రెండు జిల్లాల స్థాయి కోలాట పోటీలను విచారణ గురువు ఫాదర్ శౌరి ప్రారంభించారు. బుధవారం మరియమ్మ తల్లి స్వరూపంతో పురవీధుల్లో ఊరేగింపు ప్రదర్శన, అనంతరం దివ్యబలిపూజ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిస్టర్లు, కమిటీ సభ్యులు, సంఘపెద్దలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పల్లెగూడెంలో డంపింగ్‌యార్డు స్థల పరిశీలన

స్థల పరిశీలన చేస్తున్న కమిషనర్, తహసీల్దార్

ఖమ్మం రూరల్, మే 13: మున్సిపాలిటీ పరిధిలోని పల్లెగూడెంలో పదెకరాల స్థలంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసేందుకు ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి తహసీల్దార్ పీ రాంప్రసాద్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డు లేకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఉన్నతాధికారుల అదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో రెండు చోట్ల డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలో త్వరలో రైతుబజార్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన డిప్యూటీ సీఎం

వైరాటౌన్, మే 13: మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంగళవారం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్‌తో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల గురించి భట్టి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శీలం వెంకటనర్సిరెడ్డి, మల్లు రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లకు దారి ఏర్పాటు చేయాలి

ముదిగొండ, మే 13: మండలంలోని ముత్తారంలోగల డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు దారి ఏర్పాటు చేయాలని లబ్ధిదారులు మంగళవారం తహసీల్దార్ సునీత ఎల్జెబిత్‌కు వినతిపత్రం అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ గ్రామంలో 20డబుల్ ఇళ్లకు గతంలో ఉన్న దారిలో రాకపోకలకు కొందరు ఇబ్బంది పెడుతున్నారన్నారు. రోడ్డును ప్రభుత్వమే ఇచ్చిందని ఇప్పుడు తమను ఇబ్బంది పెట్టటం సరికాదని అన్నారు.

'ప్రతి విద్యుత్ స్తంభానికి ఓ కరెంట్ బల్బు'

ఖమ్మం రూరల్, మే 13: మ